


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 15 ఫిబ్రవరి 2025 | 11 పేజీలు


# కోళ్ళకు బర్డ్ ఫ్లూ... వైరస్




- భయం గుప్పిట్లో ప్రజలు
- చికెన్ తినదంటున్నప్రభుత్వం
- పడిపోయిన చికెన్ ధరలు
- అప్రమత్తమైన అధికారులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కోళ్ళకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందని ప్రభుత్వం తెలపడంతో ప్రజలు ఒకింత భయానికి లోనవుతున్నారు.. బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందని తెలవగానే చికెన్ కొనుగోళ్ళు అమాంతం పడిపోయినాయి.కోళ్లకు వైరస్ సోకినట్టుగా అధికారులను నిర్ధారించడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు . కోళ్ళ వ్యాధుల పట్ల పౌల్ట్రీ యజమానులు జాగ్రత్తగా ఉండాలని, పశుసంవర్ధక అధికారులు పరిశీలన జరిపి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో అధికారులు చికెన్ తినోద్దంటూ ఉత్తర్వులు జారీ చేశారంటూ ప్రచారం జరుగుతుండడంతో భయంతో ఒక్కసారిగా చికెన్ తినలంటేనే ప్రజలు జంకుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 24 గంటలు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, ఏపీ నుంచి కోళ్లు, గుడ్లు రాకుండా నిరోధించాలని సూచించింది. చికెన్ వినియోగం తగ్గడంతో ధరలు అమాంతం పడిపోయాయి.

2లో

### వేసవి వడగాలుల నష్ట నియంత్రణకు

## ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**-వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

వేసవి వడగాల్పుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని అన్నారు. మార్చి నుంచి జూలై వరకు ఆశా కార్యకర్త నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ (మిగతా 2లో)



## సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లండి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో పలు సందర్భాలలో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలను సరైన పత్రాలు చూపించి తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పలు సందర్భాలలో స్వాధీనం చేసుకున్న 64 వాహనాలను జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్‌కు తరలించడం జరిగిందన్నారు. మొత్తం 55 ద్విచక్ర వాహనాలు,మూడు కార్లు,ఆరు ఆటోలు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్నట్టు ఎస్పీ తన ప్రకటనలో వెల్లడించారు. వాహన యజమానులు ఆరు (మిగతా 2లో)

## ఆరుగురు కాపర్ వైర్ దొంగల అరెస్ట్

### -35 కిలోల కాపర్ వైర్, రెండు బైకులు స్వాధీనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు పగులగొట్టి కాపర్(రాగి) దొంగతనం చేస్తున్న దొంగలపై రామగిరి పోలీసులు నిఘా పెంచి వారిని పట్టుకున్నారు. శుక్రవారం దొంగలను అరెస్ట్ చేసినట్లు రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు. గత కొద్ది రోజులుగా రామగిరి మండలంలోని బేగంపేట, (మిగతా 2లో)



# ఐదేళ్ల పాలనలో అంచెలంచెలుగా ఫాక్స్ అభివృద్ధి

## - ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

**సూర్య వేములవాడ**

పాలకవర్గం ఐదేళ్ల పాలనలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంచెలంచలుగా అభివృద్ధి చెందిందనిప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. పదవి కాలం ముగియడంతో వేములవాడ పట్టణంలోని ప్యాక్స్ కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటితో చైర్మన్ డైరెక్టర్లు పనిచేసి ఐదు సంవత్సరాలు పూర్తయిందని, ఈ ఐదు సంవత్సరాలలో రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేసామన్నారు. పాలకవర్గం ఏర్పడినప్పుడు 11 కోట్ల వ్యాపారాలు నడుస్తున్నాయని, ఐదు సంవత్సరాలల్లో 37 కోట్ల వ్యాపారాలు పెంచామన్నారు. రైతుల సహకారంతో, డైరెక్టర్ల సహకారంతో ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలు ఎప్పటికీ మర్చిపోలేమని, పాలక వర్గంపై చూపెట్టిన మమకారాలను జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. అధికారంతో ఉన్నా, లేకున్నా రైతుల కోసం పనిచేస్తామని, రైతులకు ఎలాంటి అవసరం ఉన్న తనని సంప్రదించాలని చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి కోరారు. సొసైటీ ఉద్యోగుల తోడ్పాటుతో సంఘం అభివృద్ధిలో ముందుకెళ్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం గోదాముల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరికొన్ని భవనాలు నిర్మాణంలో ఉన్నాయని, వాడిని కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకొని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషి చేసినప్పటికీ, వివిధ కారణాల ద్వారా కాలేకపోయిందని, వచ్చే పాలకవర్గమైన పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషిచేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సొసైటీ ఉద్యోగులు, పాలకవర్గం కలసి పనిచేశారని, రైతన్నలకు ఎలాంటి సందర్భంలోనైనా మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, ఏరువ జేసింతా, కొండ వెంకటేశం, చెర్ల అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కూరి సురేందర్ రెడ్డి, గుగులోతు భూలవ్వ, దొంతగోని రాజయ్య గౌడ్, చిందం రమేష్ తదితరులు ఉన్నారు.

# మహాకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

## - న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన మహాకాళి అమ్మ వారిని శుక్రవారం న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు దర్శించు కున్నారు. అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేసి కట్ట కానుకలు సమ ర్పించారు. అనంతరం ఆలయ కమిటీ వారు రవీందర్ రావును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వీరితో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, మాజీ ఎంపీటీసీలు కొమిరిశెట్టి లక్ష్మణ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఉన్నారు.

# కోర్టు ముందు న్యాయవాదుల నిరసన

**సూర్య వేములవాడ**



వేములవాడ కోర్టులో న్యాయవాదులు శుక్ర వారం విధులు బహిష్కరించారు. ఈ సంద ర్భంగా బార్ అసోసి యేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి హరిషపై కరణ్ సింగ్ అనే నిందితుడు చెప్పు విసరడాన్ని నిరసిస్తూ కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఫోక్సో కేసులో కరణ్ సింగ్ అనే నిందితుడికి జీవిత ఖైదు విధించిన జడ్జిపై చెప్పు విసరడం అత్యంత బాధాకరమని, న్యాయ సూత్రాల ప్రకారం తీర్పులు చెప్పే న్యాయమూర్తులపై దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. న్యాయమూర్తులకు, న్యాయవాదులుగా అండగా ఉంటామని, ఈ చర్యని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినీ కాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, వేముల సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్,పెంటరాజు, గొంటి శంకర్, పిల్లి మధు, కటకం జనార్ధన్, బీమా మహేష్, మాదాసు దేవయ్య, సుంకపాక నవీన్,తాహెర్ పాషా, అనిల్, సుమన్, శ్రీకాంత్,మహేశ్, మమతా,పావని తదితరులు ఉన్నారు.

# దామోదర సంజీవయ్య 125వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆంధ్రప్రదేశ్ మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 125వ జయంతి వేడుకలు సిరిసిల్ల పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. పలు పార్టీల నేతలు సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం దామోదర సంజీవయ్య ఎనలేని సంక్షేమ పథకాలు అమలు చేశాడని,దళితులకు కూడు గూడు నినాదంతో ముందుకెళ్లి ఎంతోమందికి ఇండ్లను నిర్మించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.నేటి తరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో భారత రాష్ట్ర సమితి పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు చోప్పదండి ప్రకాష్, సంజీవయ్య విగ్రహ కమిటీ అధ్యక్షులు మాల మహానాడు జాతీయ నాయకులు రాగుల రాములు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడగట్ల మురళి,పాటి కుమార్ రాజు,రాగుల జగన్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

**సూర్య తంగళ్ళపల్లి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల అధికారులు తప్పనిసరిగా నియమాలు పాటించాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఆదేశించారు.స్థానిక సంస్థలైనటువంటి జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల సంబంధించిన ఆరో,ఏ ఆర్ ఓ,పి ఓ, ఏపీ ఓ అధికారులకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నికల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల అధికారులుగా తమ తమ బాధ్యతను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే ఓటరుకు 18 రకాల గుర్తింపు కార్డులను అనుమతించడం జరుగుతుందన్నారు.ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఎన్నికల విధుల్లో కావలసిన సదుపాయాలన్నీ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత అధికారులకు తెలుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్,ఎంపీవో మీర్జా బేగ్,ఎంఈఓలు రాజు నాయక్, దూస రఘుపతి,ఏ ఈ మహేష్, ఎన్నికల శిక్షణ అధికారి ఉపేందర్ పాల్గొన్నారు.

# ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## - బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కిచెన్, స్టోర్ రూంలోని బియ్యం,ఇతర ఆహార పదార్థాలను సిద్ధం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు.అనంతరం 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరు విద్యార్థులు ఉన్నారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ,పరిసరాలు శుభ్రం చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మ్యాథ్స్,బాటనీ పాఠ్యాంశాలు బోధించారు.ఆయా పాఠ్యాంశాల్లో అనుమానాలు నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.పబ్లిక్ పరీక్షల్లో



విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మ, టీచర్లు పాల్గొన్నారు.

# గాలిపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిశీలన

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అందించిన భూముల్లో వేసిన పంటలను ఎస్సి కార్పొరేషన్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్ ఇడి. డి. స్వప్న ఆదేశానుసారంతో సిబ్బంది గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు.దళితులకు ప్రభుత్వం అందించిన 3 ఎకరాలు భూమి పొందిన లబ్ధిదారులను ఏయే పంటలు వేశారని, పంటలకు అనువుగా వుండి సాగునీరు వసతులు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం భూములు అందించిందని అభూముల్లోకి వెళ్లేందుకు దారి సమస్య వుందని,సరి హద్దులు కూడా వేయలేదన్న విషయాలను దృష్టికి తీసుకోచ్చారు.వర్షాదార పంటలు వేస్తున్నట్లు అవి కుడా వర్షాలు తగ్గగానే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చెంది బోర్వెల్లు మంజూరికి కృషి చేయాలని కోరారు.జిల్లా అధికారిణి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం చూపేడుతుందాన్నారు. అనంతరం ఆ భూముల్లో వేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మధు, నవీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనీల్, లబ్దిదారులు, గ్రామస్థులు వున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో

# పూల్వామా అమరులకి ఘన నివాళి

**సూర్య వేములవాడ**




పుల్వామా దాడి ఘటనలో తమ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సుదేశి మాట్లాడుతూ సరిహద్దుల్లో దేశ రక్షణకు పాటుపడుతున్న సైనికులకు ప్రతీ ఒక్కరూ రుణపడి ఉండాలని, ఇండియన్ ఆర్మీ చూస్తున్నటువంటి సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత రక్షణ వ్యవస్థపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవళిక, రజిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ హరీష, పిఈటి సుధాకర్, మారుతి, ఏవో సుధీర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్యం విస్తీర్ణ అధికారులు ఆరోగ్య పర్యవేక్షకులకు శుక్రవారం స్థానిక సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సూపర్వైజర్ క్యాడర్లో ఉన్న వారందరూ వారి పరిధిలోని సబ్ సెంటర్లు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో వీలైనంత వరకు క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేయవలసిందిగా ఆదేశించారు. వారి తనిఖీల్లో భాగంగా సబ్ సెంటర్లలో ఆమ్ సెంటర్లలో నిర్వహించే 14 రకాల రిజిస్టర్లను తనిఖీ చేయవలసిందిగా సూచించారు. ప్రతి సెంటర్లో కనీసం 105 రకాల మందులు ఉండేలా చూడాలని, డ్రగ్ స్టాకు రిజిస్టర్ మెయింటైన్ చేయవలెనని ఆదేశించారు. వాలిడేషన్ కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రతి నెల 5వ తారీఖు లోపల హెచ్ ఎం ఐ ఎస్ రిపోర్టులు ఆన్లైన్లో సమర్పించవలసిందిగా కోరారు. అడల్ట్ బీసీజీ టీకా వేయుట కొరకు అర్హులైన వ్యక్తులను అందరిని నమోదు చేయవలెనని ఆదేశించారు. గర్భవతుల నమోదు 100% జరగాలని, నమోదు చేసిన వారందరికీ రెండు డోసుల టీడీ వ్యాక్సినేషన్ వేయించవలెనని, వారందరినీ గవర్నమెంట్ హాస్పిటల్లో డెలివరీలకు ప్రోత్సహించవలనని సూచించారు. మన జిల్లాలో ఎక్కువగా సిజేరియన్ డెలివరీలు జరుగుచున్నవి. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని కోరారు. పుట్టిన పిల్లలు అందరికీ 100 శాతం టీకాలు వేయించవలెనని ఆదేశించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్,ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డి పి ఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, కటుకం భూమేశ్వర్, హెచ్ ఈ ఓ రాజేశం జిల్లాలోని సిహెచ్ఓ లు, హెచ్ ఈ ఓ లు, హెల్త్ సూపర్వైజర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని శాసన మండలికి పంపించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి**

**సూర్య జగిత్యాల**



కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని శాసన మండలికి పంపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు సమావేశానికి తరలి వచ్చారు. సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుల్వమా ఘటనలో అమరులైన సైనికులకు నివాళిగా మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. జగిత్యాల ముద్దు బిడ్డ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలన్నారు. ఆంధ్ర విద్యా సంస్థలకు ధీటుగా విద్యా బోధన అందించేందుకు కరీంనగర్లో నరేందర్ రెడ్డి విద్యా వ్యవస్థలు ఏర్పాటు చేయటంతోనే స్థానికులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు స్థాపించి, వేలాది మందికి విద్యా బోధన చేసిన విద్యా వేత్త నరేందర్ రెడ్డి నీ ఘన విజయం సాధించేలా సమష్టిగా కృషి చేయాలన్నారు. విద్యా వ్యవస్థలో నరేందర్ రెడ్డి అంటే ఒక బ్రాండ్, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి, మెరుగైన విద్యా బోధన అందజేస్తూ, బ్రాండ్‌గా నిలిచారన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు.జగిత్యాలలో 30 వేల ఓట్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



## చర్మ వ్యాధులకుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య పెగడపల్లి**



ప్రజలకు చర్మవ్యాధులపై అవగాహన కల్పించి మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేశారు. సందర్భంగా ఉపవైద్యాధికారి మాట్లాడుతూ చర్మ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అసంక్రమిత వ్యాధులైన క్యాన్సర్, బిపి మధుమేహం, లాంటి వ్యాధుల సర్వే నిర్వహించాలని, చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేశారు. చర్మ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ నరేష్, సిహెచ్ఓ మహేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుని కళ్యాణం

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని బోయవాడలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పర్మి నర్సయ్య, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, వాల్గొట్ పురుషోత్తం, ఆర్మూర్ రాజేష్, ప్రోహార్ హేమాచందర్, గుండు నాగేష్,ఆర్మూర్ పోచయ్య, వాల్గొట్ నరేష్,లక్ష్మణ్ ప్రవీణ్, తోపారపు నాగయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో

## పట్టుబడ్డ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష

**సూర్య గొల్లపల్లి**

గత డిసెంబర్ 28న గొల్లపల్లి పోలీసులు చిలువకోడూరు గ్రామ శివారులో చేపట్టిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగా జగిత్యాల స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కరుణాకర్ 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కావున ఎవరైనా మద్యం తాగి వాహనాన్ని నడిపినట్లు అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని గొల్లపల్లి పోలీసులు హెచ్చరించారు.

ఉద్యోగులకు, పెన్షనర్లకు

## నిమ్స్‌లో ఉచిత ఔట్ పేషంట్ సేవలు

**సూర్య జగిత్యాల అర్బన్**


ప్రభుత్వ ఉద్యోగులకు,పెన్షనర్లకు నిమ్స్ హైదరాబాద్‌లో అవుట్ పేషంట్ చికిత్సలు,పరీక్షలు కూడ ఉచితంగానే చూస్తున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఉద్యోగులు,పెన్షనర్లు చేయవలసింది మన హెల్త్ కార్డ్ జిరాక్స్ తీసుకొని ఈ.హెచ్.ఎస్.కౌంటర్ వద్దకు వెళ్ళి నేమ్ ఎంట్రీ చేసుకుని ఓ.పి.కార్డు తీసుకోవాలి.ఐతే నిమ్స్‌లో మూడు బ్లాక్స్ (బిల్డింగ్స్) ఉన్నాయి. మీరు ఏ బ్లాక్‌కు వెళితే ఆ బ్లాక్‌లోనే ఓపి కార్డు తీసుకోవచ్చు. ఫస్ట్ బ్లాక్‌లో ఉండే డిపార్టమెంట్స్ డేర్మాటాలజీ,ఎండో క్రినాలజీ,జెనెరల్ మెడిసిన్, గయినకాలజీ, హేమ టాలజీ, మెడికల్ అంకాలజీ, నెఫ్రోలజీ, ఆర్థోపెడిక్స్,ప్లాస్టిక్ సర్జరీ, రేడియేషన్, డిపార్ట్మెంట్స్ ఉంటాయి.మిలీనియం బ్లాక్ లో ఉండే డిపార్ట్ మెంట్స,రెహుమాటలజీ, న్యూరాలజీ,ఎపిలెప్సీ క్లినిక్,న్యూరో సర్జరీ, డిపార్ట్మెంట్స్ ఉంటాయి.

**- స్పెషల్ బ్లాక్: దీనిలో ఉండే డిపార్టమేంట్స్:**

కార్డియాలజీ,కార్డియో తెరాసిక్ సర్జరీ,చెస్ట్ క్లినిక్, యూరోలజీ, వాస్క్యులర్ సర్జరీ, జెనెటిక్స్,సర్జికల్ అంకాలజీ,సర్జికల్ గ్యాస్ట్రో ఏంట్రాలజీ, మెడికల్ జీ.ఈ.డిపార్ట్మెంట్స్ ఉంటాయి.మీరు ఏ బ్లాక్కు వెళ్ళాలనుకున్న ఆ బ్లాకుకు వెళ్ళి ఈ.హెచ్.ఎస్.కౌంటర్‌లో పేరు ఎంట్రీ చేసుకొని డాక్టర్స్‌ను కలిసి, డాక్టర్స్ రాసిన టెస్టులను మళ్ళీ అదే బిల్డింగ్‌లో ఈ.హెచ్.ఎస్.కౌంటర్కు వచ్చి బిల్ చేయించుకొని పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చు. మెడిసిన్స్ ఉచితంగా కావాలంటే మాత్రం ఖ్యరతబాద్ వెల్ నెస్ సెంటర్ కు వెళ్ళి తీసుకోవచ్చని, వనస్థలిపురం వెల్ నెస్ సెంటర్లో సైతం మందులు ఉచితంగా తీసుకోవచ్చని ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల, పెన్షనర్ల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని ఆత్మకూర్‌లో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కోరుట్ల నియోజకవర్గం లో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని మల్లికార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, రాజోజి భూమయ్య, పిడుగు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీర్పూర్ ఆర్ఐ ఆర్డివో కార్యాలయానికి అటాచ్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ ఆర్ఐ 1 రాహుల్‌ను జగిత్యాల ఆర్డివో కార్యాలయానికి అటాచ్ చేసినట్లు తెలిసింది. ఆర్ఐపై పలు ఆరోపణలు వినిపించిన నేపథ్యంలో ఉన్నతాధికారులు అటాచ్ చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. అయితే అటాచ్ ఆర్డర్ రద్దు చేసి యదా స్థానంలో కొనసాగడానికి ఆర్ఐ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయమై ఆర్డివో కార్యాలయ పరిపాలనాధికారి తఫజులు హుస్సేన్ ను వివరణ కోరగా ఆర్డివో ట్రైనింగ్ లో ఉన్నారని, సోమవారం ఆర్డివో విధులకు వస్తే ఆర్ఐ అటాచ్‌కు గల కారణాలు తెలుస్తాయన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పైడిమడుగు విద్యార్థి

**సూర్య కోరుట్ల రూరల్**



జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన లాంగ్ జంప్ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 16 లాంగ్ జంప్ విభాగంలో ఆకుల రామ్ చరణ్ తండ్రి ఆకుల అశోక్. అదేవిధంగా అండర్ 18 విభాగంలో దుమ్మాల నవదీప్ తండ్రి దుమ్మాల రాజారావు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సి. ఆనంద్ మాట్లాడుతూ డిస్టిక్ అథ్లెటిక్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఆనంద్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులను విజయం సాధించే దిశగా కృషి చేయాలని పిడి శ్రీలత కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 15 ఫిబ్రవరి 2025



# కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసించండి

**- బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ పోరాడండి**

**- సి ఐ టి యు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీలు**

**సూర్య మంథని**



సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ లు మాట్లాడుతూ, దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ పోరాడాలని అన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అంటూనే రైతు రుణమాఫీ పథకం, ధరల స్థిరీకరణ చట్టానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టిందన్నారు. ఉద్యోగాల భర్తీకి ప్రణాళికలు లేవని, ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం ఆర్థికంగా సహకరిస్తుందని బాహాటంగా బడ్జెట్లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం తప్ప మరొకటి కాదని అన్నారు.కేంద్ర బడ్జెట్లో పారిశ్రామిక రంగానికి రూ.5,300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని, 2024-25 బడ్జెట్లో రూ.5,624 కోట్లు కేటాయించగా ఈసారి రూ.324 కోట్లు భారీ కోత విధించిందని, అదే సమయంలో పారిశ్రామికవేత్తల రాయితీల కోసం మాత్రం రూ.13,145 కోట్లు కేటాయించారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, నవ రత్నాలు, దేశంలో ఉన్న 78 మినీ రత్నాలను ప్రైవేటీ కరించడం, అమ్మివేయడం, కార్మిక సంస్క రణలను వేగవంతం చేసే చర్యలు చేపట్టారని, ప్రభుత్వ రంగ సంస్థలను, పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేసేదిగా బడ్జెట్ ఉందన్నారు. తీవ్రమైన నిరుద్యోగం, వేతనాల్లో కోత, ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ డిమాండ్ తగ్గిందని, దీనిని పరిష్కరించడానికి బదులు మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు, సంప న్నులకు మరిన్ని రాయితీలిచ్చి ప్రోత్సహించడం దుర్మార్గమని, సంపన్నులపై, బడా కార్పొరేట్ శక్తులపై పన్ను విధించాలని, ఉపాధి కల్పనకు నిధులు కేటాయించాలని, కనీస వేతనాలకు గ్యారంటీ ఇచ్చి కార్మికుల, ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2025-26 ప్రజా, కార్మిక, రైతు, వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను రాష్ట్ర కార్మికవర్గం అంతా తీవ్రంగా వ్యతిరేకించాలని, బడ్జెట్ ప్రతిపాదనలను సవరించి కార్మిక, రైతు, ప్రజా అనుకూల బడ్జెట్గా మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపెల్లి తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇరుగురాల ప్రసాద్,సాంబయ్య, శ్రీనివాస్, రఘునాథ్,రఘుపతి, రైతులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

**- స్పందించిన దాతలకు ధన్యవాదాలు**

**- క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం రాంనగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అన్నమల్ల విజయ్ కుమార్ కూతురు పెళ్లి విషయం మరియు వారి ఆర్థిక పరిస్థితి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ దృష్టికి తీసుకురాగా సభ్యుల సహకారంతో పున్నం మధుకర్ రూ.1516, పల్లె ప్రతిమ పీవీరావు రూ.1000,వెంకటేశ్వర్లు రూ.1000, లక్ష్మీనారాయణ (ఎస్ఎస్ఓ) రూ.1000, గంట వెంకటరమణారెడ్డి రూ.500, అసం తిరుపతి రూ.500,దొడ్ల శ్రీనివాస్ రూ.500,సత్య రెడ్డి రూ.500 రూపాయలను, బెల్లం జ్యోతి శ్రీనివాస్ చీర, సింగరేణి లైజన్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ మట్టెలను క్లబ్ సభ్యుల చేతుల మీదుగా పెళ్లి కూతురు అంజలికి అందజేయడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విజయ్ కుమార్ కుటుంబ పరిస్థితిని లయన్స్ క్లబ్ దృష్టికి రాగానే సభ్యులతో చర్చించగా అందరూ సానుకూలంగా స్పందించి వారికి తోచినంత సహాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు సాయం చేయడం లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు గొప్పవి అని అలాగే దేవుడి హుండీలో రూపాయలు వేస్తే భక్తులు అనుకుంటాం అదే రూపాయలు పేదవారికి సహాయం చేస్తే మిమ్మల్నే దేవుడు అనుకుంటారని కాబట్టి ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరుతూ, భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ పీవీ రావు,డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,తీగల శ్రీధర్, ఉడత ఓదెలు, సతీష్, ప్రదీప్, ఎరబోయిన గంగయ్య మరియు దుస సాయి ప్రియ,దాసరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఈ ఓ విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతుల పట్ల శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థికి చదవడంలో వచ్చే సమస్యల్ని నివృత్తి చేయడానికి ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కృషి చేయాలని, స్లిప్ టెస్టకు హాజరు కావాలని ప్రతి పరీక్షకు ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ప్రతిరోజు జరిగే స్లిప్ టెస్ట్ లో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ విధమైన పద్ధతులు విద్యార్థులు నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అభ్యసన దీపిక లోని ప్రశ్నలు వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రతి తరగతిని పరిశీలించి విద్యార్థులకు సూచనలు ఇచ్చి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామగిరి సుదర్శనం, ఉపాధ్యాయులు సౌమ్య వెంకటరమణ, శంకరయ్య, మమత, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- నియంత్రించేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు**

**- మంథని ఆర్డీవో సురేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మంథని ఆర్డీవో కాసనబోయిన సురేష్ అన్నారు. రామగిరి మండలం కలవచర్ల ప్రధాన రహదారి వద్ద రెవెన్యూ, పోలీస్, మైనింగ్ సిబ్బంది ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వుల క్రమం అక్రమ ఇసుక రవాణాను నియంత్రించడం కొరకు ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక రవాణా చేయాలని ఆయన సూచించారు. నిబంధనలు దాటి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వాహనాలు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమములో రామగిరి తహశీల్దార్ పి.సుమన్, రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్ర కుమార్, ఆర్.ఐ కే.మహేష్, గడ్డం రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్.ఆర్.ఎస్, ట్రెడ్ లైసెన్స్, వివిధ మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి పురపాలక భవనాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పురపాలక భాగంలోని ప్రతి సెక్షన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్.ఆర్.ఎస్, ట్రేడ్ లైసెన్స్ మేళాలను కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.పెద్దపల్లి పట్టణంలో 100 శాతం ఆస్తి పన్ను, ట్రెడ్ లైసెన్స్ రెన్యూవల్స్ వసూలు పూర్తి చేయాలని అన్నారు. వార్డు అధికారులు మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, ఏ ఈ సతీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగం వృధా కాదు

**- బజరంగదళ్ నగర సంయోజక్ మణిదీప్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశంకోసం అమరులైన వారి త్యాగం వృధా కాదని భరతమాత సేవలో సదా బజరంగ దళ్ కార్యకర్తలు కార్యోన్ముఖులై ముందుకు సాగుతారని బజరంగదల్ నగర సంయోజక్ బొలవేణి మణిదీప్ అన్నారు. జమ్మూకాశ్మీర్ పుల్వామాలో 2019లో ఇస్లామిక్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన భారత సైనికులకు శుక్రవారం నివాళులర్పించిన అనంతరం మణిదీప్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 14అనగానే ప్రతీ ఒక్కరికి ప్రేమికుల దినోత్సవం మాత్రమే గుర్తుకు వస్తుందని కానీ, ఉగ్రవాదుల దొంగదెబ్బకు అసువులుబాసిన 40మంది సైనికుల త్యాగం నేటి యువతకు గుర్తు లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాన్ని ప్రేమించలేని వాడు దేనిని ప్రేమించలేడన్న ఆయన, దేశం బాగుంటేనే సాటి మనుషుల పట్ల ప్రేమను పంచడం సాధ్యం అవుతుందన్న విషయాన్ని యువత గ్రహించాలని పిలుపునిచ్చారు. ఇస్లామిక్ టెర్రరిస్టులకు మద్దతుగా నిలిచే దేశద్రోహులకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు విజయ్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, చందు, రమేష్, రవితేజ, సిద్దు, వంశీ, మణీ, మనోజ్, శివ, సన్నీ, మహేష్, అవినాష్, టిల్లు, రాకేష్, అభినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగుస్తున్న పిఏసిఎస్ పాలకవర్గాన్ని సన్మానించిన దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో మంథని వ్యవసాయ సహకార సంఘం పదవి కాలం ముగుస్తున్న తరుణంలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ మరియు డైరక్టర్ లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ రానున్న రోజులలో రైతులకు,సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు వెళ్ళాలని పాలకవర్గ సభ్యులకు సూచించారు.ఇన్ని రోజులు పదవి కాలంలో ఉండి రైతులకు అండగా నిలిచిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు బోనస్ అందజేశమని, రైతు సోదరుల ముఖంలో ఆనందం చూడటమే మా కర్తవ్యం అని శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రమే ఆధారం

**సూర్య- కోరుట్ల**


జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక్ శర్మ కోరుట్లకు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్యామ్ సుందర్ శర్మ సిద్ధాంతి చే గణించబడిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శిరోమణి సిద్ధాంత భాస్కర బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ పంచాంగ గణితం కంటే సనాతనమైన గణితం మరొకటి లేదని అంతరిక్ష ప్రయోగాలకు కూడా పంచాంగ గణితమే ఆధారమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన శిష్యుడు ఆవిష్కరణలో పాల్గొనడం గర్వంగా ఉందని శ్యామసుందర్ శర్మకు దైవజ్ఞమరియు సిద్ధాంతరత్న బిరుదమును ఇవ్వనైనదని ఆయన తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు కీ.శే పాలెపు వెంకటరాజయ్య శాస్త్రి స్మారక పురస్కారమును జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ



విరివింటి ఫణి శశాంక శర్మ, పాలెపు రాజేశ్వర శర్మ ,వారి కుటుంబ సభ్యులు అందించారు. ఫణి శశాంక శర్మ ని జ్యోతిర్విద్యారత్నాకర అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫణి శశాంక శర్మ గారు మాట్లాడుతూ జ్యోతి శాస్త్ర మూలాలు తెలియకుండా జ్యోతిష్యం చెప్పడం దోషమని తెలిపారు. పంచాంగ గణితం చేయడం అనేక అంశాలతో కూడుకున్నదని నిరంతర సాధన అవసరమని ఆయన తెలిపారు. అలానే శృంగేరి జగద్గురువుల ఆశీస్సులు పొందిన శ్యామ సుందర సిద్ధాంతి పంచాంగం ఈ ప్రాంతంలో ప్రాచుర్యంలోకి రావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన శృంగేరి శారదాపీఠం ఉభయ రాష్ట్రాల సంచాలకులు బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్య శర్మ మాట్లాడుతూ జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని ఆధ్యాత్మికతకు అభ్యున్నతికి పరమార్థ సాధనకు జ్యోతిష్య శాస్త్రమే మూలం అని అన్నారు. పంచాంగ విశిష్టతను గురించి చెప్తూ దృక్ సిద్ధాం తం పూర్వ సిద్ధాంతం విశిష్టతను వివరించారు. బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, మాట్లాడుతూ శ్యాంసుం దర్ శర్మ, పంచాంగం రూపొందించడం కోరుట్ల పట్టణానికి గర్వకారణం అని అన్నారు. ఈ సంద ర్భంగా బ్రాహ్మణ సేవా పరిషత్ ఆధ్వ ర్యంలో శ్యాంసుందర్ సిద్ధాంతి గారిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ భట్ల దత్తాత్రేయ శర్మ, బ్రాహ్మణ సేవా పరిషత్ గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్, ఆర్థిక కార్యదర్శి స్వరాజ్, రామకృష్ణ శాస్త్రి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నృసింహున్ని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్, టిపిసిసి డెలిగేట్ మెంబర్

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని బోయవాడలో లక్ష్మి నృసింహ దేవాలయంలో నిర్వ హిస్తున్న బ్రహ్మోత్సవాల్లో శుక్ర వారం టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌లు పాల్గొని నర సింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పర్మీ నర్సయ్య, తోపరపు నాగయ్య, ఆర్మూర్ రాజయ్య, నరేందర్, మగ్గిడి సురేష్, ఆర్మూర్ రంజిత్,వాల్గొట్ నరేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కల్లెడ గంగాధర్,బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెప్పు విసిరిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**- న్యాయవాదుల డిమాండ్ - విధుల బహిష్కరణ**

**సూర్య మెట్‌పల్లి**



రంగారెడ్డి జిల్లా మహిళా జడ్జ్ పై చెప్పు విసిరిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఘటనను నిరసిస్తూ శుక్రవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ ఓ హత్యాయత్నం కేసు విచారణ జరు గుతుండగా మహిళ జడ్జ్ పై చెప్పు విసిరి న్యాయవాదులను అసభ్య పద జాలంతో దూషించిన కరణ్ సింగ్ పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు కే శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్, ఒజ్జల శ్రీనివాస్, యుద్ధ వీర్, అలాల సత్యనారాయణ, భానుమూర్తి, మధు సూదన్ రెడ్డి, శేఖర్, జగన్, సుధాకర్, గంగాధర్, రాజారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, రామ్ రెడ్డి, ప్రవీణ్, సుదర్శన్, నర్సగౌడ్, అశోక్, స్రవంతి, మానస, కావేరి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధియే సహకార సంఘాల లక్ష్యం

**సూర్య కోనరావుపేట**



రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సహకార సంఘాలు పని చేస్తాయని కోనరావు పేట పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. పాక్స్ ద్వారా 12 మంది రైతులకు కర్షక మిత్ర వ్యవ సాయ రుణాలు మంజూరు కాగా 60 లక్షల 20 వేల విలువైన 12 చెక్కుల ను మండల కేంద్రంలోని పాక్స్ కార్యాలయం లో రైతులకు శనివారం అయన అందజేశారు. ఈ కార్యక్రమం లో పాక్స్ వైస్ చైర్మన్ భూంరెడ్డి, డైరెక్టర్ రమేష్ రెడ్డి,రాజు, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రం,కేడిసీసీ బ్యాంకు మేనేజర్ రఘునాథ శర్మ , సీఈవో కేశవులు రైతులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వెంకన్న జాతర

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని గుమ్లాపూర్ గ్రామం లో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో కోరుట్ల నియోజ కవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ముక్కలు చెల్లించుకున్నారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాన్ని సమర్పించారు. పూజ కార్యక్రమం అనంతరం రథోత్సవాన్ని తిలకించారు జాతరలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎన్నమనేని తిరుపతిరావు నిర్వహించారు శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సంఘ సభ్యులు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ జాతరలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ ఏలేటి భూమరెడ్డి, మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


**- మాల సంఘాల డిమాండ్**

**సూర్య మెట్‌పల్లి**

ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగిందని మాలల కోసం ప్రత్యేక ఎస్సీ మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా పట్టణంలో బందులో పాల్గొన్న మాల సంఘం నాయ కులు పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహంకు పూలమా లలు వేసి అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం ఏంపరికల్ డాటా సేకరించకుండానే వర్గీకరణ చేపట్టారని వర్గీకరణలో ఎస్సీ మాల వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. పంజాబ్ తరహాలో 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో దాసరి బాబు, పొట్ట రాజేశ్వర్, గోరు మంతుల మారుతి, రాసమల్ల సురేష్, కారం రాజయ్య, బత్తుల భరత్, బిట్లుగు కార్తీక్, సాగర్, బాల్క రాజేందర్, భూరం శ్రీధర్, బక్కూరి మధు, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మాసం రంజిత్ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయన వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు,వైస్ చైర్మన్ కాశవేణి మహేష్,మాజీ సర్పంచ్ గోపు పరశురాములు,కచ్చకాయల మహేష్,ఉప్పుల ప్రదీప్, మాసం సుమన్, ప్రవీణ్,నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## భీమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ భీమే శ్వర స్వామి కళ్యా ణం, జాతర మహో త్సవాల సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను ఆలయ పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ మిత్ర యూత్ ఆద్వర్యం లో నిర్వహించిన కబడ్డీ పోటీలను తిలకించి,విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు అచ్యుత్ రావు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,మోర రామ్మూర్తి,మాజీ కౌన్సిలర్‌లు తురగ శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,నాయకులు చంద్ర తేజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట, కిష్టం పెట్ గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. రామాజీ పేట్ కు చెందిన మైస ప్రశాంత్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రాయికల్ మండలం చెందిన నల్లాల గంగారం అనారోగ్యం తో బాధపడుతూ ఉండగా వారిని వారి స్వగృహం కిష్టం పెట్ లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నాయకులు బెజ్జంకి మోహన్,పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, విజయ్,భరత్, భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, తిరుపతి గౌడ్, ఆదేపూ హరికృష్ణ, సిరిపురం సత్తయ్య,ఆకుల శ్రీనివాస్,వెంకటేష్,శంకరయ్య ఉన్నారు.

## యువకుడి అవయవ దానంతో మరో నలుగురు ప్రాణాలు నిలబెట్టిన వైనం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గోడిసెలపేట గ్రామానికి చెందిన చెందిన యువరైతు ముస్కు రాజేందర్ రెడ్డి(35) గత గురువారం ఉదయం ఇంటి వద్ద తల తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు హుటా హుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని సర్జరీ చేసినట్లు తెలిపారు. మరింత మెరుగైన వైద్యం కోసం 10 వ తేదిన వైద్యుల సలహా మేరకు సోమాజిగూడ యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్ళగా అక్కడి వైద్యులు ప్రాణం నిలబెట్టడానికి అన్ని రకాల వైద్య సేవలు అందించి శత విధాల ప్రయత్నం చేసినప్పటికీ చివరికి గురువారం బ్రెయిన్ డెడ్ గా బంధువులకు తెలియజేయడం జరిగింది, డాక్టర్ల కోరిక మేరకు రాజేందర్ రెడ్డి అవయవాలను మరో నలుగురు ప్రాణం నిలబెట్టుటకు దానమియ్యమని కుటుంబ సభ్యులను కోరగా, ప్రాణాలు నిలబెట్టడం కోసం అవయవ దానానికి కుటుంబ సభ్యులు సమ్మతి తెలిపారు. కాగా మృత్యువుతో 8 రోజులు పోరాడిన రాజేందర్‌కి స్వర్గలోక ప్రాప్తి కలగాలని అభిమానులు సన్నిహితులు కోరుకుంటున్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య- కోరుట్ల**



రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ మెట్రోపాలిటన్ జిల్లా జడ్జిపై నేరస్థుడు దాడికి పాల్పడిన సంఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త న్యాయవాదుల విధుల బహిష్కరణ చేయాలనే పిలుపు మేరకు శుక్రవారం కోరుట్ల కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, సురేష్, రఘు, సత్యం, శ్రీనివాస్,గంగాధర్,అమరెందర్ రావు, నరేందర్, గణేష్, ప్రేమ్, వివేక్, నవీన్, రమేష్, విజయ్ సాయి, అల్లె రాము, ఉమా,దీప న్యాయవాదులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై దాడి న్యాయ వ్యవస్థను అవమానించినట్టే

## - కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేదన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదులపై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగ రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు



కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సీనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా సాన్వి ఆరోహణం 2025

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల-డిఫెన్స్ అకాడమీ వార్షిక ఉత్సవ వేడుకలు ఆరోహణం 2025 పేరుతో రేగుర్తిలోని శుభం ఫంక్షన్ హాల్ లో అత్యంత ఆనందకరమైన వాతావరణంలో నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో ముఖ్య అతిధి శాతవాహన విశ్వవిద్యాలయం విసి ఓ.ఎస్.డి.డాక్టర్ డి హరికాంత్ పాల్గొని, విద్యార్థులకు పలు ఆసక్తికరమైన విషయాలు తెలియజేశారు అభివృద్ధి చెందిన భారతావనిలో






విద్యార్థుల భూమిక ముఖ్యమైనదని, కష్టపడి ప్రతి ఒక్కరూ విద్యారంగంలో రాణించాలని వ్యక్తి అభివృద్ధి దేశాభివృద్ధి అని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.ప్రముఖ న్యాయవాది అరోరా విద్యాసంస్థల చైర్మన్ ఎంవి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచిస్తూ మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థానం సాధించాలని సూచించారు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ గాలిపెల్లి నాగేశ్వర్ మాట్లాడుతూ వీడు లేకుండా విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షల్లో బాగా చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్, శ్రీ వశిష్ట జోనల్ డైరెక్టర్ వేణుమాధవ్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరాం భద్రయ్య, ఎస్సార్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పర్చునూరు సురేందర్, కళాశాల ప్రిన్సిపల్లు నరేష్, వేముల కిరణ్ హర్ష,సాధన డిగ్రీ కళాశాలల, శాన్వి విద్యాసంస్థల అధ్యాపకులు విద్యార్తులు పాల్గొన్నారు.



### పతిభ కనపరిచిన విద్యార్థులకు, గురువుకు ఘన సత్కారం

**సూర్య, హుజురాబాద్**



అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన విద్యార్థులకు, వారి గురువు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను ఘనంగా సత్కరించారు. శుక్రవా రం ఇటీవల హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ కరాటే పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన ఎస్కే షాదుల్లా బాబా, జున్ను కావ్య, ఓ. సన్నిహిత, హుమేరా తస్లీమ్, సిహెచ్ ఆదిత్య వర్ధన్, సిల్వర్ మెడల్ సాధించిన సిహెచ్ సాయి చరణ్ లను, వీరికి మంచి శిక్షణ ఇచ్చిన వారి మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యాదిగిరి నాయక్, లారీ అసోసియేషన్ నాయ కులు ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, ఎండి. తౌసిఫ్, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డైరెక్టర్ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు, గ్లోబల్ షోటోకాన్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరచిన పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ సైన్స్ ఒలింపియాడ్ లో స్థానిక అల్గునూరులోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, రెండవ లెవల్ లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి మూడవ,ఐదవ ర్యాంకులతో పాటు జిల్లా స్థాయిలో రెండు, మూడు స్థానాల్లో ర్యాంకులు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.శ్రీకర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో 9 వ తరగతి కి చెందిన డి.హర్షిణి,7వ తరగతి చెందిన కే.సాన్వి,అలాగే జిల్లా స్థాయిలో 8వ తరగతి చెందిన సత్య త్రివేద్ 2వ స్థానం,7వ తరగతి కి చెందిన రాణా యాదవ్ 3వ స్థానం 9వ తరగతి కి చెందిన పి .సుదీక్షిత 2వ స్థానంలో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి. యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, గైడ్ టీచర్ ఎస్.వి.ఎస్.రావు గణిత, సైన్స్ ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

### ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**సూర్య, వీణవంక**

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగుస్తున్న ఇప్పటి వరకు స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయడంలో పూర్తిస్థాయిలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విద్యార్థులను పట్టించుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అనిల్, రాకేష్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్నల్ మార్కుల తనిఖీకి బృందాలు

**సూర్య, హుజురాబాద్**

మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలు వ్రాసే పిల్లల ఇంటర్నల్ మార్కుల తనిఖీకి బృందాలు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేస్తున్నాయని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పిల్లల మార్కులను తనిఖీలు చేయడానికి ప్రభుత్వం నాలుగు తనిఖీ బృందాలను ఏర్పాటు చేసిందని, ఆ బృందాలు వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి ఇంటర్నల్ మార్కుల రిజిస్టర్ లను, కాపీలను తనిఖీలు చేసి పరిశీలిస్తారని తెలిపారు. ఈ తనిఖీలు ఈనెల 19 లోగా పూర్తవుతాయని, తనిఖీ బృందాలు సర్టిఫై చేసిన మార్కులను బీఎస్సీ తెలంగాణ వెబ్ సైట్ లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలని సూచించారు.

### అన్నదానం వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్లో జిల్లా ఆర్య వైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో కూలీ పని చేసుకునే చిరు వ్యాపారాలు చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే మహిళలకి పిల్లలకి సముద్రాల యాదగిరి రమాదేవి పెళ్లిరోజు సందర్భంగా వారి యొక్క సహకారంతో అన్నప్రసాధ వితరణ, స్వీట్స్ వాటర్ బాటిల్స్ పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

### అమరులైన వీర జవాన్లకు జోహార్

**సూర్య కొత్తపల్లి**



పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు జోహార్లు కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎంతోగాను తమ జీవితాలను త్యాగం చేస్తున్న మహోన్నతమైన వ్యక్తులు జవాన్లు అని కొనియాడారు. వారి సేవలు దేశానికి ఎంతో గాను ఉపయోగపడతాయని తెలిపారు. 40 మంది సైనికులు అమరులైన పుల్వామ ఘటనకు ఆరు సంవత్సరాలు అవుతుందని పాకిస్తానీ ఉగ్రముకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ శివ పార్వతుల రథోత్సవం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం జమ్మికుంట పురవీధుల మీదుగా స్వామివారి చిన్న రథోత్సవం కనుల పండుగ గా నిర్వహించారు మహిళల కోలాటాలు తపస్వి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పిల్లలతో పలు నృత్య రూపకాలు భవాని భజన మండలి వారి కోలాటాలు కూచిపూడి భరతనాట్యలతో భక్తులను మంత్ర ముగ్దలను చేసింది భక్తి పాటల తో చిన్న పిల్లలు వేష దారణాల తో పట్టణ పురవీధుల మీదుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి చిన్న రథోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ భక్తులు పట్టణ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసిన పేరం కిషన్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని లచ్చయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ నిరుపేద కుటుంబానికి తనవంతుగా రాగంపేటకు చెందిన పేరం కిషన్ తల్లిదండ్రులు పేరం గంగమ్మ పేరం-బక్కయ్య, భార్య పేరం విజయలక్ష్మిల జ్ఞాపకర్థం పేరం కిషన్ వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్-సౌజన్య తాజా మాజీ సర్పంచ్ మామిడి లత-రాజేశం ఆధ్వర్యంలో బోయిని లచ్చయ్య కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లా డుతూ ఇప్పటివరకు 17 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, సిరవేణి శ్రీనివాస్,నీలి లక్ష్మన్, ముంజల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్కింధకాండ... రైతుకు వ్యధ..

ఆరుగాలం కష్టపడి పండించే పంటను రక్షించుకోవడానికి రైతులు వినూత్న పద్ధతులను పాటిస్తున్నారు. ఒకప్పుడు ఊరురా విపరీతంగా సాగు చేసే మొక్కజొన్న పంట నేడు కోతుల బెడదతో తగ్గుముఖం పట్టింది.గ్రామాల్లో సంచరిస్తున్న వానర సైన్యం రైతుల పాలిట శాపంగా మారింది. దీంతో పంటను రక్షించుకునేందుకు రైతులు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శివారులో మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు పంట చుట్టూ చీరలు కంచె ను ఏర్పాటు చేశాడు రైతు. కిష్కింధకాండ వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని అధికారులు చర్యలు తీసుకునే అటవీ ప్రాంతాలకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

- సూర్య ఫోటోగ్రాఫర్.. పెద్దపల్లి





## ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు హాజరయ్యారు.



ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన పది నెలల లోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రావడం సంతోషమన్నారు .కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల లోపు కరీంనగర్లో ఇంజనీరింగ్ కాలేజ్ లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే నెల రోజుల్లోపు ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ప్రతిపక్షాలు నరేందర్ రెడ్డి పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టే విధంగా కృషి చేయాలన్నారు గత 24 సంవత్సరాలుగా 12,000 మంది పండిత ఉద్యోగులు ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు కల్పించిందన్నారు గతంలో కరీంనగర్లో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆ కోచింగ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత సౌకర్యం ద్వారా కామారెడ్డి నిర్మల్ నుండి ఎంతోమంది మహిళలు వచ్చి ఉచిత కోచింగ్ లో సద్వినియోగం చేసుకున్నారన్నారు. త్వరలోనే ప్రైవేటు పాఠశాలలకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే లైబ్రరీ లో డిజిటల్ విధానాన్ని అమలుపరుస్తూ మధ్యన భోజనాన్ని ఏర్పాటు చేస్తానన్నారు . అంతేకా కుండా మహిళలకు యువకులకు వేరువేరుగా గదులు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .

ఈకార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, సోగ్రాభి, సిపిఐ నాయకులు చెన్నా విశ్వనాథం ,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ లో విద్యార్థుల నమోదుకు చర్యలు

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -15 రోజులలో డీ.ఈ.ఈ.టీ యాప్ లో విద్యార్థులు నమోదయ్యే లా చర్యలు

### -డీ.ఈ.ఈ.టి యాప్ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ డి.ఈ.ఈ.టీ లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీ.ఈ.ఈ.టి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలు, అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు



పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందని అన్నారు.ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీ.ఈ.ఈ.టి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ %ల% ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీ.ఈ.ఈ.టి లో నమోదయ్యే లా చూడాలని అన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు , ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో, ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీ.ఈ.ఈ.టీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. ఇండస్ట్రీ హనుమంతు సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో పత్తి ధర 6900

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం పత్తి ధర 6900 పలికింది మార్కెట్కు 16 వాహనాలలో 150 క్వింటల పత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్ట ధర 6,900 మోడల్ ద్వారా 6800 కనిష్ట ధర 6,600 రూపాయలతో కొనుగోలు చేశారు సంచుల్లో పత్తికి గరిష్టదర 5800 చెల్లించారు ఆధార్ సర్వర్ పనిచేయకపోవడంతో సిసిఐ సంస్థ పత్తిని ఐదో రోజు కూడా కొనుగోలు చేయ లేదు ఆధార్ సర్వర్ పని చేయకపోవడంతో సోమవారం నుండి ఐదు రోజుల పాటు రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో మద్దతు ధర కన్నా తక్కువకే వ్యాపారులకు విక్రయిస్తున్నారు సోమవారం నుండి ఐనా ఆధార్ సర్వర్ పని చేయించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు శని ఆదివారాలో మార్కెట్ కు సెలవు ఉంటుందని తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభం అవుతుందని మార్కెట్ కార్యదర్శి తెలిపారు

## స్వదేశీ మేళ లోని ' శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ' సాహిత్య ప్రదర్శన శాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించబడుచున్న ' స్వదేశీ మేళా ' లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఏర్పాటు చేసిన సాహిత్య ప్రదర్శన శాలను జిల్లా కలెక్టర్ పమీల సత్పతి



సందర్శించి, సాహిత్యంలోని పుస్తకాలు అద్భుతంగా ఉన్నాయని అందరూ చదివి జ్ఞానాన్ని పెంచుకోవచ్చని కలెక్టర్ అన్నారు.పాఠశాల ప్రబంధకారిని కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి జిల్లా కలెక్టర్ పమీల సత్పతికి పాఠశాల బ్రోచర్స్, శిశుమందిర్ సాహిత్యము అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, ముక్క హరీష్ బాబు, దుర్శెట్టి నిరంజనా చారి, ఉత్కూరి రాధాకృష్ణారెడ్డి, మేచినేని దేవేందర్ రావు, గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కోట లక్ష్మారెడ్డి, కళ్లెం వాసుదేవా రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పుల్లల శ్యామ్, మంద నగేష్ రెడ్డి, కొండా గంగాధర్, తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సావాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా లో సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలను శనివారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా



ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి అయన పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం జగదాంబ అమ్మవారికి, మేరమ్మ యాడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... సం త్ సేవాలాల్ మహారాజ్అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్న స్థాయికి ఎదగాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా ఎస్టీ సెల్ నాయకులు ప్రకాష్ నాయక్, నాయకులు తిరుపతి నాయక్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్య మల్యాల**



ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం సాయంత్రం తీవ్ర గాయాలు అయిన ఘటన కొండగట్టు ఆర్యవైశ్య భవనం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన శ్రావణ్ కోరుట్లలో ఫంక్షన్ కు హాజరై వరంగల్ వైపు స్కూటీ పై వెళుతున్న శ్రావణ్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రావణ కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రునీ పూర్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇట్టి ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి

## - సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**


యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ అన్నారు. గురువారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం, డైరెక్టర్ (ఈఅండ్ఎం)డి . సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు భూపాలపల్లి గనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరామ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీల లో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను



అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సాహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వలన సంస్థకు అలాగే వారి కుటుంబాలకు కూడా నష్టం జరుగుతుందని తెలిపారు. మీకు కావలసిన అన్ని వనరులు, పరికరాలు, ఎస్ డి ఎల్ లు శాంక్షన్ చేస్తామని అన్నారు.

**ఆబ్సెంటిజం ఉండకూడదు:-**

ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ కి మిలిటరీ డాక్టర్ ను నియమిస్తాం. సంస్థ లో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకత కు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత కు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్ళడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గనులలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రత తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలని, గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. రాజేశ్వర్ రెడ్డి, జిఎం ఏ. మనోహర్ (సిపిపి), ఎస్వోటు జిఎం ఎస్.కవీంద్ర, కెటికె ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. వెంకటరామరెడ్డి , కెటికె ఏజెంట్ గ్రూప్ జె.వెంకట రమణ , కెటికె-5 మేనేజర్ జాకీర్ హుస్సేన్, గుర్తింపు సంఘం ఏఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ పి.రాజేందర్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా బీర్పూర్ నరసింహస్వామి వనమహోత్సవం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారి వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమంలో స్వామి వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామివారు వనవిహారానికి తీసుకొని వెళ్లడం జరిగింది. వనవిహారనికి స్వామివారు వివాహమాడిన చెంచులక్ష్మి నీ తీసుకొని వెళ్లి వనంలో గజవాహనంపై విహరిస్తూ విశ్రాంతి వనాధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు భక్తులందరికీ సమాజంలో వనాలు ప్రకృతి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పుతూ చెట్టును నాటి చెట్టును పూజిస్తూ వనదేవతను పూజించి వనవిహారంగా ఉంచి నరసింహస్వామి వారు గుట్ట పైకి విచ్చేయడం జరుగుతుంది. స్వామివారి వనవిహార కార్యక్రమం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోషా, సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు, సంజయ్ ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా డైరెక్టర్ రామచంద్రరావు, మాజి దేవాదాయ చైర్మన్ సామ్రాట్, అడవిశాఖ అధికారులు శ్రీనివాస్, కిరణ్, ప్రకాష్, నవీన్, వివిధ గ్రామాల ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

**- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమంను బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ హాజరై మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులైన చిన్నమెల్ల అంజిరెడ్డి కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు గ్రేట్యూయేట్లు వేయించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి అని చందుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసి బిజెపి బలపరిచిన అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఓటు వేయించవలసిందిగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొకిలె విజేందర్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పో%శీ%చెట్టి రాకేష్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, మండల భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య సుల్తానాబాద్**

రంగారెడ్డి జిల్లా 9 వ అదనపు జిల్లా న్యాయమూర్తి హరిషాపై ఓ నిందితుడు చెప్పు తో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శుక్రవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ న్యాయ మూర్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో న్యాయమూర్తులు, న్యాయవాదుల, కోర్టు సిబ్బంది పై దాడులు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చట్టాలతో పాటు , న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**సూర్య పెగడపల్లి**



భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిన్నమలై అంజి రెడ్డి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, పట్టభద్రుల ధర్మపురి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ జ్యోతి రెడ్డి, అయ్యన్న గారి భూమన్న అన్నారు. మండలం కేంద్రంలోని పలు పాఠశాలలు కళాశాలలో బిజెపి అభ్యర్థి తరఫున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు ఉద్యోగులకు చేస్తున్నట్టు సేవల గురించి వివరించారు. మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కొమ్ము రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేరు అంజి , నేదరి సాయి కృష్ణ, కాకర్ల సతీష్, తోడేటి గట్టయ్య, కాసెట్టి రాజు, బోగ లతేష్, బీరయ్య, రాజిరెడ్డి, హరీష్, నిఖిల్, అనిల్, కోట మల్లేశం, రాయుడు, హరీష్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### ఏపిఏ ఇంఛార్జి జీఎం గా కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏపిఏ డివిజన్ ఇంచార్జి జీఎం గా కొలిపాక నాగేశ్వర్ రావు యాజమాన్యం నియమించింది. ఇంతకు ముందు ఇక్కడ జీఎం గా పనిచేసిన కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్(పిపి) గా నియమితులయ్యారు. దీంతో ఏపిఏ ఏజెంట్ గా పనిచేస్తున్న కొలిపాక నాగేశ్వర్ రావు ను ఇంఛార్జి జీఎం గా యాజమాన్యం నియమించింది.

### ఆల్ ఇండియా సెంట్రల్ ఆర్మడ్ ఫోర్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య కామారెడ్డి**



ఆలిండియా సెంట్రల్ ఆర్మ్ ఫోర్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో పుల్వామాలో జరిగిన సంఘటనకు ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరవీరుని నివాళులర్పించడానికి దేవుని స్థానిక దేవునిపల్లి భగత్ సింగ్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అమరవీరుని భార్య శ్రీమతి బాలమణి తో పాటు అధ్యక్షులు , అంబిర్ రాథోడ్ కార్యదర్శి గౌసుద్దీన్ కోశాధికారి కృష్ణారెడ్డి సభ్యులు తిరుపతి గౌడ్ కాసర్ల రవీందర్ రంజిత్ సింగ్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

### రాధాకృష్ణ ను పరామర్శించిన ఐఎంఏ డాక్టర్ల బృందం

**సూర్య, జమ్మికుంట రూరల్:**



సీనియర్ పాత్రికేయుడు అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కే. సురంజన్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరి ంటెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామ ర్శించారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐఎంఏ డాక్టర్ల బృందం వారి స్వగ్రామానికి వెళ్లి రాధాకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్, విలాసాగర్ గ్రామం మాజీ ఉప సర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సావాలు.

**సూర్య,రాయికల్**



శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో రాజనగర్ తండా,లీల్యా నాయక్ తండాలలో జయంతిని ఘనంగా నిర్వహించారు.ధర్మజాగరణ ప్రముఖులు సురేందర్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అని ఆయన అన్నారు.సేవాలాల్ హిందూ ధర్మం గొప్పతనం గురించి,బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడని, హింస పాపమని,మత్తు,ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్ ఇతర కులాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. సేవాలాల్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారనీ,వాటిలో ఫేరీ ఫర్ ఒకటి అని అన్నారు.గిరిజనుల ఉన్నతి కోసం ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు మతమార్పిడులను అరికట్టడం క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలవునవి చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ కార్యకర్తలు గుగులోవత్ జలపతి,నగవత్ శ్రీను, తిరుమల్,జ్యోత్స్న, తండా మహిళలు పాల్గొన్నారు.

### ఇల్లందకుంట గ్రామపంచాయతీలో శుక్రవారం సభ

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళలకు శుక్రవారం సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఐరన్, ప్రోటీన్, విటమిన్ లకు సంబంధించిన ఆహార పదార్థాలను తీసుకోవలసిన తీరును వారికి వివరించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, అంగన్వాడి టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

# మేము భూములు ఇవ్వలేం...తేల్చి చెప్పిన రైతులు

## - గ్రామ దేవత బొడ్రాయి కి,మండల తహసీల్దార్‌కు వినతిపత్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి రామగిరి జిల్లా మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్క్ ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. ఈ మేరకు రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం రైతులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 2008వ సంవత్సరంలో 150 ఎకరాల భూమి ప్రభుత్వం తీసుకుందని, మరల 250 ఎకరాలు తీసుకోవ డానికి నిర్ణయించిందని దీనిని రైతులందరూ వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికే మా భూముల నుండి రైల్వే లైన్,గ్యాస్ పైప్ లైన్, పెద్ద టవర్ల లైన్, ఎల్లంపల్లి పైప్ లైన్ పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భూములు కూడా పోతే మాకు తినడానికి తిండి కూడా కరువవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికీ ఇదే ఒక గ్రామాన్ని ఎందుకు ఎంచుకుంటున్నారని మండల బిజెపి



అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ ఆరోపించారు. ఈ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినప్పుడే మా భూములపై కన్ను వేశారని అర్థమైందని వారన్నారు. ఏది ఏమైనా రైతుల భూములు గుంజుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. గ్రామ సభ ఏర్పాటు చేయకుండా భూములకు అధికారులు తీర్మానం చేస్తే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంలో భూములు తీసుకుంటున్నట్టు పబ్లికేషన్ ఎలా చేశారని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన బొడ్రాయి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తదనంతరం రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.సుమన్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగరాల రవి, గెల్లు చామంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, బాద్రపు కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరు శ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ సర్కార్

## - ఈ నెల 23న గోదావరిఖనిలో ఏఐఎఫ్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ

## - కమాన్ పూర్ లో కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలో కార్మికులు పోరాడి సంపా దించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ హరిస్తుందని ఏఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తూరి సదానందం లు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఈ నెల 23న గోదావరిఖనిలో నిర్వహించే ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిపోతున్న కార్పొరేటీకరణ వల్ల కార్మికులను కార్మికులుగా గుర్తించలేని అస్థిత్వ సమస్య సృష్టించిందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్లుగా కుదించిందన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థల వల్ల శ్రమ దోపిడీ తీవ్రం చేసిందన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు, హక్కులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేని వేతన బానిస వ్యవస్థను తయారు చేసిందన్నారు. కులం, మతం పేర ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ మనిషికి మనిషికి మధ్య అంతరాలను పెంచుతుం దన్నారు. ఖనిజ సంపదను అంబాని, ఆదాలకు కట్టబెట్టడానికి కేంద్ర మంత్రి అమిత్‌అ ఆదివాసీలపై పోలీసు బలగాలను, ప్రైవేట్ సైన్యాన్ని ఉసిగొల్పి నరమేదం సాగిస్తున్నారన్నారు. ప్రజల మౌళిక సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. అప్రజాస్వామిక పద్దతుల్లో కార్పొరేట్ సంస్థలకు రాష్ట్రంలోని భూములను కారుచౌకగా దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు. నేడు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమన్నారు. గోదావరి ఖనిలో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి టి. రత్నకుమారి, హమాలీ కార్మికులు కొలిపాక శంకర్, సాయికుమార్, రాజయ్య, చంద్రయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శబ్-ఏ-బరత్ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో శబ్ ఏ బరాత్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని గుండారం మండల కేంద్రంలో ఈ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ముందుగా తమ తమ ఇండ్లలో వంటకాలు వండుకుని తమ తమ స్వర్గస్తులైన కుటుంబ సభ్యులకు ఫాతిహా ఇవ్వడం ఆనవాయితీ. అలాగే రాత్రంతా మసీదులో జాగారం చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం తమ పూర్వీకుల కోసం సమాధుల వద్దకు వెళ్లి సమాధులపై పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శబ్ ఏ బరత్ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. ఏ భరత్ విశిష్టత గురించి మత గురువులు వివరించారు. ఈ కార్యక్రమంలో రఫీక్ అహ్మద్ ఖాన్ షౌకత్ ఖాన్ ఖాళీ ఖ్క్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, ఆల్ఫాన్ ఖాన్, సజ్జు, దిల్లు, హబీబ్, లల్లు, షాకీర్ ,జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**సూర్య కోనరావుపేట**




స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కోనరావ పేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం రోజున ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎంపిడివో శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న పివో, ఏ పివో లకు ఎన్నికల విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో వారు తీసుకోవలసిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు బ్యాలెట్ బాక్స్ లు ఇతర ముఖ్యమైన ఎన్నికల విధివిధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు ముఖ్యపాత్ర వహిస్తారని ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా ఎన్నిక నిర్వహించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్ ను వినియోగించే విధానం, చాలెంజ్ ఓటు, టెండర్ ఓటుతో పాటు ఎన్నికల ఏజెంట్ల నియామకం ఎన్నికలు జరిగే సమయంలో తీసుకోవలసిన ముఖ్య జాగ్రత్తలపై వివరించారు. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ పూర్తి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు .ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించడానికి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఆరిఫ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బెటాలియన్ రెస్క్యూ స్టేషన్ లో సందర్శన

**సూర్య, సెంటినరీ కాలనీ**




మంచిర్యాల లోని స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బెటాలియన్ సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లోని రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించింది. రెస్క్యూ సేవల యొక్క అవలోకనాన్ని అందించడానికి ఒక చిన్న అవగాహన సెషన్ నిర్వహించారు. రోప్ రెస్క్యూ ప్రదర్శన, లిఫ్టింగ్ బ్యాగుల ప్రదర్శన నిర్వహించారు. దెబ్బతిన్న వాహనంలో చిక్కుకున్న వ్యక్తిని ఎలా సురక్షితంగా బయటకు తీయవచ్చో చూపించే వివిధ కట్టింగ్ సాధనాలను ప్రదర్శించారు. గని ఆస్తిని రక్షించడానికి ఉపయోగించే అగ్నిమాపక సేవలు మరియు శ్వాసకోశ వాతావరణం నుండి వ్యక్తులను రక్షించడానికి ఉపయోగించే శ్వాస ఉపకరణాలను ప్రదర్శించారు. రెస్క్యూ విభాగం అందించిన అవగాహన పట్ల కమాండెంట్‌తో సహా 40 మంది సభ్యుల బృందం తమ ఆనందాన్ని మరియు ప్రశంసలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కమాండెంట్ వెంకట్ రామ్, సీఐ కుమారస్వామి, రెస్క్యూ సూపరిండెంట్ బింగి మాధవరావు, అడిషనల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ విధులపై పోలింగ్ సిబ్బందికి శుక్రవారం రోజున శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విధుల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ అధికారి శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎంపీడీవో ప్రదీప్. రుద్రంగి ఎంపీడీవో నటరాజ్. చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్. మండల పరిషత్తుల సిబ్బంది. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను కాపాడుతామని ప్రతిజ్ఞ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను కాపాడుతామని విద్యార్థిని, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శు క్రవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ఎర్త్ లీడర్స్ గా ఎన్నుకున్నారు. పర్యావరణాన్ని కాపాడడం, మొక్కలను సంరక్షిం చడం తమ బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, సిజిఆర్ ప్రతినిధులు నగేష్, శంకర్, మెంటర్ టీచర్ చిరుత శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగరాల రవి, గెల్లు చేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య, మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరు శ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జిల్లా కేంద్రంలో ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ అణిచివేయబడిన వర్గంలో పుట్టిన దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దామోదరం సంజీవయ్య ఎదిగినా విధానాన్ని నేటి యువ సమాజం ఆదర్శంగా తీసుకొని సామాజిక సమాన త్వాన్ని, జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం కొరకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని కోరారు. వేములవాడ పట్టణంలో దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, భవిష్యత్ తరాలకు మహనీయుల స్ఫూర్తిని విగ్రహాల రూపకంగా అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల భాను, ప్రజా సంఘాల నాయకులు పెరుమండ్ల సంతోష్, సిరిగిరి రమేష్, పెరుమండ్ల శ్రీకాంత్, లక్కే సాగర్, నేదూరి రాజు, అలువాల రాము, పొత్తూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ పై అవగాహన.

**సూర్య,ఇల్లంతకుంట**



మండలం లోని ముస్కానిపేట, రహీంఖాన్ పేట, వంతడుపుల గ్రామాల్లోని గీతా కార్మికులకు మండల కేంద్రంలోని తాటి వనంలో కాటమయ్య రక్ష కిట్ ను ఏ విధంగా ఉపయోగించే విధానం పై గీత కార్మికులకు శుక్రవారం అవగాహన కల్పించారు. శిక్షకులు 50 మంది గీత కార్మికులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు జాగిరి అంజయ్య గౌడ్, పొన్నం వెంకటేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది నరేందర్, శ్రీనివాస్, గౌడ సంఘాల అధ్యక్షులు కొయ్యడ రాజయ్య గౌడ్,వి అంజయ్య గౌడ్, నాగుల చంద్రయ్య గౌడ్,సార శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బిజిగిరి షరీఫ్ లో షబే బరాత్ వేడుకలు

**సూర్య, జమ్మికుంట రూరల్:**
ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్ ను పఠించారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నియాజ్ రజా, మౌలానా యాసీన్



ఖాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించారు. ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకుని చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేశారు. ఈ వేడుకల్లో జమ్మికుంట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్, జలీల్, ఇమ్రాన్ హుస్సేన్, అల్తాఫ్ ఇమ్రాన్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత తమ పుట్టినరోజు వేడుకలు గోశాలలో జరుపుకోవాలి

**సూర్య, కొత్తపల్లి**
న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ కరీంనగర్ పట్టణంలోని గిద్ద పెరుమాండ్ల గోశాల కేంద్రంలో ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ పిలుపుమేరకు మాస్టర్ కొమరవెల్లి వైభవ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ,హిందూ వాహిని జిల్లా సంయోజక్ వోపా లీగల్ అడ్వైజర్ ,ప్రముఖ బెజ్జంకి శ్రీకాంత్ , మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కరీంనగర్ పట్టణంలో పుట్టినరోజు వేడుకలు గోశాలలో జరుపుకోవాలని సదుద్దేశంతో నేనిచ్చినటువంటి పిలుపుమేరకు కొన్ని వెయ్యిల మంది తమ పుట్టినరోజు వేడుకలు గోశాల కేంద్రంలో జరుపుకుంటున్నారని ఇలా జరుపుకోవడం శుభపరిణామం అని ప్రతి ఒక్కరు కూడా ఇలా జరుపుకోవాలని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోవులకి కూరగాయల వితరణ ఆకుకూరల వితరణ చేసి గోశాల కేంద్రాన్ని శుభ్రం చేశారు . ఈ కార్యక్రమంలో కొమురెల్లి శివకృష్ణ నల్లి సందీప్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్జీ పై దాడికి నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య, హుజురాబాద్**
హైదరాబాద్లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు బహిరంగ కోర్టులో దాడి నిరసిస్తూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం కేసు విచారణ జరుపుతున్న ఎల్.బి నగర్ సెషన్స్ జడ్జీ పై నిందితుడు చేసిన దాడి సరి కాదన్నారు. కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దాడికి గురైన మహిళా న్యాయమూర్తి ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అదే వ్యక్తి యొక్క ఇతర క్రిమినల్ కేసును విచారిస్తున్నప్పుడు ముద్దాయి ఆకస్మాత్తుగా బహిరంగ కోర్టులో ఆ మహిళా జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని, ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం చాలా అమానుషమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, న్యాయవాదులు ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి, ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేశ్, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా " సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ " కి శ్యాంసుందర్, రాజేష్ ల ఎంపిక

**సూర్య, హుజురాబాద్**
ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ హాకీ టోర్నమెంట్ కి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ శ్యాంసుందర్, మాటూరి రాజేష్ లు ఎంపికయ్యారు.





జడ్పీహెచ్ఎస్ ముల్కనూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సాధుల శ్యాంసుందర్, కోపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న రాజేష్ లు ఈనెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకు కాకినాడలో జరిగే ఆల్ ఇండియా " సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ " కు ఎంపికైనట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి ఎంపిక పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, సీనియర్ క్రీడాకారులు తోట రాజేంద్ర ప్రసాద్, గుడ్డెలుగుల సమ్మయ్య, బండ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, శ్రీనివాస్, రవి కుమార్, యూసుఫ్, సజ్జు, బండ రఘు, ఆరెల్లి రమేష్, తిరుపతి, కుమార్, సాయి కృష్ణ, ప్రదీప్, రాజేష్, విక్రమ్, సాంబ, వినయ్, వేణు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూమిని పలువురికి

# విక్రయించిన ఘటనలో 13 మందిపై కేసు నమోదు

### - కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి కోటేశ్వర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**
నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూమిని పలువురికి విక్రయించిన ఘటనలో 13 మందిపై కేసు నమోదు చేసినమని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ కట్టరాంపూర్ కు చెందిన సర్వేనెంబర్ 954 లో 11ఎకరాల 23 గుంటల భూమి కలదు. అందులో కరీంనగర్ వావిలాలపల్లికి చెందిన బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, అతని తల్లి అయిన బూరుగుపల్లి సత్యవతిలకు ఇద్దరికీ కలిపి 6 ఎకరాల 18 గుంటల భూమి కలదు. అదే సర్వే నంబర్ నందు వీరి భూమికి హద్దుగా అనుకొని రంగారెడ్డి జిల్లా కీసర కు చెందిన పంతంగి రామచంద్రరావుకు (83) రెండెకరాల ఆరు గుంటల భూమి కలదు. ఈ ఇద్దరికీ చెందిన భూమి కాకుండా ఇదే సర్వే నెంబర్ నందు మిగిలిన 2 ఎకరాల 39 గుంటల భూమిని ఎస్సారెస్పీ అవసరాల నిమిత్తము 1978 లో భూ సేకరణ చట్టం ద్వారా ప్రభుత్వం వారు సేకరించారు. ఇదిలా ఉండగా బాధితుడు 2002 సంవత్సరము నుండి 2022 వరకు పలు దఫాలుగా తన ఆధీనంలో ఉన్నటువంటి 06 ఎకరాల 18 గుంటలను భూమి నుండి దాదాపు 34 మందికి దాదాపు 04 ఎకరాల వరకు విక్రయించాడు. మిగిలిన 2 ఎకరాల 18 గుంటల్లో, 01 ఎకరం 20 గుంటల భూమి కరీంనగర్ టు సిరిసిల్ల బైపాస్ రోడ్డుకు ప్రభుత్వం తీసుకోగా దాదాపు 38 గుంటల భూమి ఎవరికీ విక్రయించకుండా యజమాని/బాధితుడు అయిన బూరుగుపల్లి వెంకటేశ్వరరావు తన ఆధీనంలో ఉండగా అమెరికాకు వెళ్ళాడు. అయితే అదేవిధంగా తన భూమిని హద్దుగా ఆనుకొనే ఉన్న మరొక యజమాని అయిన పంతంగి రామచంద్ర రావు 1981 వ సంవత్సరము నుండి 2004వ సంవత్సరం వరకు ఏడుగురికి పలు దఫాలుగా తనకు కలిగిన మొత్తం భూమి అయిన 2 ఎకరాల 06 (86గుంటలు) గుంటల నుండి దాదాపు 75 గుంటల భూమిని విక్రయించాడు. ఇంకా 11 గుంటలు మాత్రమే మిగిలి ఉండగా, పక్కనే హద్దులు ఆనుకొని ఉన్న బూరుగుపల్లి వెంకటేశ్వరరావు యొక్క 38గుంటల భూమిని కాజేయాలనే



దురుద్దేశంతో 2014 సంవత్సరంలో ప్రధాన నిందితులు, విక్రయదారులు అయిన ముగ్గురు బల్మూరి రమణారావు, దాసరి బుచ్చి మల్లారెడ్డి, మహమ్మద్ బషీర్ లు ఒక ముఠాగా ఏర్పడి పంతంగి రామచంద్రరావుకు అధిక డబ్బు ఆశచూపి విక్రయదారులుగా చేరి వారితో సహా మొత్తం పదిమందితో కుమ్మక్కై తప్పుడు పత్రాల ద్వారా ఒకే రోజున దాదాపు 41 గుంటలను పలు భాగాలుగా విభజించుకొని వారి పదిమంది పేరిట తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితుడు తెలిపాడు. 2022 వ సంవత్సరంలో తన భూమిని ధ్రువత్రాల్లో తనిఖీ చేసుకొనుటకు ఈసీ కొరకు దరఖాస్తు చేసుకొని చూడగా ఈ తతంగం అంతా బయటపడిందని బాధితుడు పేర్కొన్నారు. అంతేకాకుండా నిందితులు నకిలీ ధృవపత్రాలు సృష్టించుటకు ఎస్సారెస్పీ అధికారుల నుండి అక్రమంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందారని అందుకు గాను ఎస్సారెస్పి అధికారులు, తప్పుడు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందించుటలో సహకరించారని కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా బాధితుడు తెలిపిన వివరాల మేరకు నిందితులు భూమి మొత్తం ఒకే సర్వే నెంబర్ నందు ఉన్నందున తప్పుడు హద్దులు చూపుతూ సులువుగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారని, వాటిని ఆధారంగా చేసుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని భూమిని ఆక్రమించారని తేలిందని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు. దీనికిగాను 13 మంది నిందితులపై %ఖీ×= చీా:46/2025, ఖ/రావష 120-దీ, 420, 468, 471, 467 తీ/షా% 34 ఐపీసీ సెక్షన్ల ప్రకారం ప్రస్తుతానికి 13 మంది నిందితులను గుర్తించి వారిపై కేసు నమోదు చేశామని ఈ కేసులో ఇంకా విచారణ కొనసాగుతున్నదని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

**నిందితుల వివరాలు**

A-1 రంగారెడ్డి జిల్లా కీసరకు చెందిన పంతంగి రాంచందర్ రావు (83)
A-2 కరీంనగర్ క్రిస్టియన్ కాలనీ కి చెందిన మొహమ్మద్ బషీర్ (54)
A -3 కరీంనగర్ కట్టరాంపూర్ కి చెందిన బొల్లవేణి శంకర్ (64)
A-4 కరీంనగర్ జ్యోతి నగర్ కి చెందిన బల్మూరి విజయ్ కుమార్ (46)
A-5 కరీంనగర్ గణేష్ నగర్ కి చెందిన దేశవాణి శంకర్ (71)
A-7 జగిత్యాల జిల్లా ఎండపల్లి కి చెందిన మంతెన నర్సయ్య (54)
A-8 కరీంనగర్ రాఘవేంద్ర నగర్ కి చెందిన నందికొండ మురళీధర్ రెడ్డి (64)
A-9 కరీంనగర్ తిరుమలనగర్ కి చెందిన దాసరి శ్రీనివాస రెడ్డి (40)
అరెస్ట్ కాబడిన నిందితుల వివరాలు
A-6 కరీంనగర్ మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన బల్మూరి రమణ రావు (50),
A-10 కరీంనగర్ గణేష్ నగర్ కు చెందిన దాసరి సంజీవ రెడ్డి (38) మరియు
A-11 దాసరి బుచ్చి మల్లా రెడ్డి (67),
విచారణ కొనసాగుతున్న నిందితుల వివరాలు
A -12 , A -13 కరీంనగర్ ఇరిగేషన్ శాఖ కి చెందిన అధికారులపై బాధితుడు ఫిర్యాదు చేయగా వారిపై విచారణ కొనసాగుతున్నది.